# కటికలోకం

గోవాడ
అలీస్ రత్నమ్మ

●

భాగ్యవంతులకు నిలయం, దరిద్రులకు కడుపుమంటలకు గమ్యస్థానమయింది, నేడు భారతదేశం...

●

ఏ యెండలోనో, యే చెట్టునీడనో తల దాచుకుంటూ, తమ నిత్యజీవితానికి గుక్కెడు గంజినీళ్ళకు తడుంకోక తప్పటం లేదీ దరిద్రలోకంలో—

●

రెక్కలాడితేగాని డొక్కాడదీ నిర్భాగ్యపు లోకానికి—

●

ధనధాన్యాదులతో తులతూగుతూ, యేనాడైనా శత్రువు మనదేశంపై దాడి సల్పితే, తమ భాగ్యభోగ్యాలన్నీ సర్వనాశనమగుతాయని—నిరంతర భయముతో తమ నిత్యజీవితాల్ని అరచేతిలో పెట్టుకొని, తమ సంపదలకు కాపలా కాసుకుంటుంది,—ఈ ధనికలోకం—

●

కాలు కదపకుండా—సర్వసంపదల్ని అనుభవిస్తూ 'ఆకలి' అని అడిగితే 'లేద'ని నిర్మొగమాటంగా' జబాబు చెప్తుతుంది కరుడుకట్టిన సంఘం!

అశోక మద్రసోపేతంగా తయారైన పాకశాల (ఆధునిక కాఫీక్లబ్) అందు భాగ్యవంతులు కమ్మని తినుబండారాలు పొట్టలోపోసుకొని 'భేవ్' మని—బయటికి వచ్చి పొట్ట సవరించుకుంటూ—తిన్నాది అరుగుటకు 'పాన్—సుపారీ' వేసుకొని పోతూవుంటారు—

●

పక్కను ఆకలిమంటచే మలమల మాడే అనాధుడు, ''బాబయ్యగారూ! కూటికీ గుడ్డకూ లేనివారం స్వామి, మీ తాంబోళం వేసుకున్నంత లేదు. కానీ డబ్బు యిప్పించండి స్వామీ—మీకు పుణ్యాం వుంటుంది!''—అనే దీనస్వరంతో అడిగితే—

●

''ఛీ! వెధవ! పోరా!''—అని బండ బూతులు తిడతారు. రాగి దమ్మిడీ అయినా యివ్వకపోయినా—!!

కరుడుకట్టిన హృదయాలకు పరివర్తన వుందా?

---

బాలుడు—ఓయీ వూటకలములున్నవా?
వర్తకుడు—ఔట్ ఆఫ్ స్టాక్ (లేవండి)
పెంకిబాలుడు—బ్రెయిన్ వుందా?
వర్తకుడు—ఔట్ ఆఫ్ స్టాక్ (అదీలేదండి)

ఎస్. నారాయణరావు, పర్లాకిమిడి.